# ఈ దారి ఎటు?

ఇన్‌స్పెక్టర్ రఘునాథ్ సుష్టుగా భోజనం చేస్తున్న సమయంలో ఫోన్ మ్రోగింది. ఎస్. పి. గారే ఫోన్ చేసి ఉంటారని తింటున్నవాడు లేచి త్వర త్వరగా ఫోన్ వద్దకు వెళ్ళాడు. అలా ఫోన్ రావడం, అలా తింటున్న భోజనం వదిలి పరుగులు తియ్యడం మామూలే. ఒక్క భోజనం ముందే కాదు. పడక గదిలో ఉన్నా పెళ్ళాన్ని ఒక తోపు తోసి వెళ్ళి ఫోన్ ఎత్తుకోవలసిందే. తన ఉద్యోగ మలాంటిది. అసలే ఎస్. పి. ముక్కోపి.

నెలరోజులైనా అంబవరం హత్యకేసు ఇంకా డిటెక్ట్ చెయ్యలేదని ఆయన చిందులు తొక్కుతున్నారు. పైగా మరొక ఇన్‌స్పెక్టర్ హాస్పిటల్‌లో అడ్మిట్ అవబట్టి తన డ్యూటీలు కాక అడిషనల్ చార్జి కూడా తీసుకొన్నాడు. గొంతులోకి వినయం తెచ్చుకొంటూ "హల్లో, ఎవరు. సార్?" అన్న రఘూకు ఎస్. పి గొంతుకుబదులు ఫోన్‌లోంచి కె. ఎల్. సైగల్ పాట వినిపించింది.

"ఎవరు రఘూయేనా?...నేను మాధవమూర్తిని" అన్న గొంతు వినిపించింది.

'అమ్మ బతికాం రా, బాబూ' అనుకొన్నాడు.

"నేనే, మూర్తీ! ఏమిటి విశేషం" అన్నాడు.

"మనసు బొత్తిగా బాగా లేదు రఘూ! ఒక్కసారి వస్తావా— నీతో ఎన్నో మాట్లాడాలి" అన్నదా గొంతు.

నవ్వాడు రఘు.

"నీ మనసు బాగా లేదని ఆ వినిపిస్తున్న సైగల్‌పాటే చెబుతోందిలే."

"అవును.వస్తావా —ఇవేళ ఆదివారమే కదా."

"బాగుంది. పోలీసు వాళ్ళకు కూడా ఆదివారాలు పండుగలూ ఉంటాయనుకొంటున్నావా.. అయినా వస్తాలే" అంటూ ఫోన్ పెట్టేశాడు నవ్వుతూ.

అప్పటికే స్టేషన్‌లు నాలుగు ఉదయమే వెళ్ళి తనిఖీ చేసి వచ్చాడు. జైలు వార్డులు తనిఖీ చేశాడు. ఎస్. పి. గారు ఫోన్ చేస్తే ఎమర్జెన్సీగా అటెండ్ కావాల్సిన అంబవరం హత్యకేసును తానే స్వయంగా ఇన్‌వెస్టిగేట్ చేస్తానని చెప్పాలి. ఇవీ ఈనాటి కార్యక్రమాలు.

భోజనం అయ్యాక క్షణం కూడా కూర్చోకుండా మామూలు మఫ్టీ డ్రస్సులో జీపు దిగి మాధవమూర్తి బంగళా చేరుకున్నాడు.

"మూర్తి ఉన్నాడమ్మా" అనడంతో పేము కుర్చీలో కూర్చొన్న వసంతలక్ష్మి భారీ శరీరంతో లేచి నిల్చొని—

"రండన్నయ్యా... మేడ మీద ఉన్నారు" అన్నది నవ్వుతూ.

ఆమె అలా లేచినప్పుడు ఆయాస పడింది. ఆ ఆయాసం కన్పించకుండా కప్పి పుచ్చుకొనేందుకు నవ్వింది.

మేడ మీదికి వెళ్ళాడు రఘు. అక్కడ హాల్లో మాధవమూర్తి అదో విధమైన నిమగ్నతతో సైగల్ గజల్స్ వింటున్నాడు. రఘుని చూసి పాటను ఆపు జేసి నవ్వుతూ "రా,రఘూ...కూర్చో" అన్నాడు.

నిశ్శబ్దంగా కూర్చొన్నాడు రఘు. నిజంగా పోలీసులు దొంగలు, హంతకులు తిట్లు అరుపులు మధ్య తను తిరిగే వాతావరణానికీ, ఇక్కడి ప్రశాంత వాతావరణానికీ చాలా బేదం ఉంది. మూర్తి ఉన్న ఈ హాలు ప్రశాంతతకు చిహ్నంగా ఉంది. తెల్లని పాలరాతి నేల. మైల్డ్ సెంటెడ్ స్మెల్.

గోడలకు రమణ మహర్షి. శివానందులు, అరవిందులు, రామకృష్ణ పరమహంస, వివేకానందుడు, గాంధిమహాత్ముడు, గౌతమబుద్ధుడు చిత్రాలు ఒక వైపు మెహిదీ హసన్, పర్వీన్ సుల్తానా, బడేగులామలీఖాన్, పలుస్కార్, ప్రభాఅత్రే, చెంబై వైద్యనాథయ్యర్, బాల మురళీకృష్ణ, కె. ఎల్. సైగల్,కె. సి. డే చిత్రాలు మరొకవైపు.

ఒకమూల తెల్లని తెర ఎదురుగా కృష్ణాజినము, మాధవమూర్తి ఉభయ సంధ్యల్లోనూ అక్కడే కూర్చొని ధ్యానం చేసుకొంటాడు. మిగతా విరామ సమయాల్లో సంగీతం వింటూ కూర్చొంటాడు.

రఘునాథ్ ఆ మందిరాన్ని చాలాసార్లే చూసి ఉన్నా ఎప్పుడొచ్చినా అక్కడి ప్రశాంతతకు ముగ్ధుడవుతూ ఆ చిత్రాల వైపు అలా తన్మయుడై చూస్తూ కూర్చుంటాడు. తన డ్యూటీ ఒత్తిడు లెక్కువయి చిరాకేసి నప్పుడల్లా అలా వస్తుంటాడు రఘు. మూర్తితో తన బాధలు చెప్పుకొని ఉపశమనం పొంది వెళతాడు.

ఇప్పుడలా కాకుండా మూర్తే తనకు మనసు బాగా లేదని చెప్పడంతో రఘుకు ఆశ్చర్యం కూడా వేసింది.

జేబులోంచి విలువైన సిగరెట్టు పేక తీసి మూర్తికి అందించాడు రఘు, "ఇక్కడ వద్దు బయట వరండాలో కెళ్ళి ముట్టిద్దాం" అన్నాడు మూర్తి. ఆ ప్రశాంత మందిరంలో సిగరెట్లు తాగకూడదని రఘుకు గుర్తొచ్చింది.

మిత్రులిద్దరూ వరండాలోని పేము కుర్చీల్లో ఆశీనులయ్యారు. సిగరెట్లు ముట్టించారు.

"ఇప్పుడు చెప్పు— మనసెందుకు బాగో లేదో!" అన్నాడు రఘు.

మూర్తి నవ్వాడు అందుకు. "నా బాధ మరొకరికి చెప్పుకోరాని మూగబాధ, రఘూ!" అన్నాడు.

ఆశ్చర్యపోయాడు రఘు ఇతడికేం బాధలున్నాయా అని.

నలభై రెండేళ్ళు వస్తున్నా ఒక్క వెంట్రుక కూడా నెరవకుండా ఉన్న చక్కని క్రాఫింగు, పాలు కారతాయా అన్నట్టున్న తెల్లటి ముఖ వర్చస్సు. జుబ్బా పైజామాతో బాగా ఒడ్డూ పొడవూ కలిగి మరొక కె. ఎల్. సైగల్ అవతరించాడా అన్నట్టున్న మాధవమూర్తికి కూడా బాధలున్నాయా అనుకొన్నాడు రఘూ.

మూర్తి డిప్యూటీ కలెక్టర్. జిల్లా కలెక్టర్ ప్రమోషన్‌లిస్టులో ఉన్నవాడు. పెద్దబ్బాయి సురేష్ ఇంజనీర్ అయాడు. రెండవది అమ్మాయి ప్రమీల. ఎం. ఎ., పాసయి పి. హెచ్,డి. కృషి చేస్తోంది. మూడవది సరోజ బి. ఎస్‌సి., రెండవ సంవత్సరం. నాలుగవది అన్నపూర్ణ— ఇంటర్ చదువుతోంది.

పోనీ వాళ్ళ పెళ్ళిళ్ళ బాధలా అంటే అదీలేదు. ప్రమీలకు ఒకలెక్చరర్‌తో మ్యారేజి సెటిల్ అయింది. ఈ మూడవి వెళ్ళితే పెళ్ళి జరిగిపోతుంది. సురేష్ తన చెల్లెలి పెళ్ళి అయ్యాక చేసుకుంటానన్నాడు.

రఘు, మూర్తి బాల్యమిత్రులు. మూర్తితో పోల్చితే రఘు చాలా భిన్నంగా ఉంటాడు. కేవలం డ్రస్సు డాంబికం తప్పితే మూర్తితో ఎందునా సరిపోడు. వెంట్రుకలకు డైయింగ్, డూప్లికేట్‌పళ్ళు, కడుపుకు నాలుగేళ్ళ క్రితం జరిగిన అల్సర్ ఆపరేషన్, మైనస్ ఫైవ్ కళ్ళజోడు... మరి ఇన్ని లోపాలున్నా నవ్వులూ కులాసారాయుళ్ళగా తిరుగుతుంటాడు. తనకన్నా ఎత్తున్న కొడుకులు పెళ్ళిళ్లై పిల్లల నెత్తుకున్న కుమార్తెలు ఉన్నా ఇంకా స్త్రీ వ్యసనం వదల్లేదతడికి.

"నాబాధ చెప్పుకొనేందుకు ఇన్నేళ్ళొచ్చాక సిగ్గవుతోంది,రఘూ" అన్నాడు మూర్తి

"స్నేహితుడ్ని—నావద్ద సిగ్గెందుకు, బాబూ?" అన్నాడు రఘు లాలనగా నవ్వుతూ.

"ఎలా బాబూ,చెప్పుకోడం."

"ఏమీ హెల్త్ కండిషన్?"

"నా హెల్త్ కేమొచ్చిందయ్యా... కానీ మరొకరి హెల్త్ కండిషనే నన్ను బాధిస్తోంది."

"ఎవరా మరొకరు?"

"నీ చెల్లాయేనయ్యా..."

"నా చెల్లాయి హెల్త్ విన్నెందుకు పిడిరోస్తోంది, బాబూ...."

"అర్థం చేసుకో..." అన్నాడు మూర్తి.

లోతుగా ఆలోచించాడు రఘు.

"అర్థమైంది, మూర్తీ!" అన్నాడు.

"ఇదిమరొకరికిచెప్పరాని బాధ. నీచెల్లెలిమూలంగా నాలుగేళ్ళుగా బలవంత బ్రహ్మచర్యాన్ని అనుభవిస్తున్నాను."

ఆశ్చర్యమైంది రఘుకు.

"నా చెల్లెలు అంతటి బలహీనురాలా..."

"ఆవిడకు నాలేళ్ల క్రితమే ఒక ట్యూమర్ ఆపరేషన్ చేశారుకదా... ఇప్పుడు షుగర్, హై బి.పి. శరీరం లావై ఏళ్ళకూడాలేవు— అడుగుతీసి అడుగువేస్తే ఆయాసం. దాంపత్య జీవితానికి బొత్తిగా అశక్తురాలు."

"అర్థమైంది, మూర్తీ!"

"నేనూ ఉప్పు కారం తినే మనిషేకదా. ఎన్నేళ్ళు విగ్రహించుకోగలను చెప్పు? స్లీపింగ్ టాబ్లెట్స్. బ్రాందీ విస్కీలాంటి మాదక ద్రవ్యాలు నేను ముట్ట

దని నీకు తెలుసు."

నవ్వాడు రఘు సానుభూతిగా.

"రాత్రిళ్లు నిద్రరాదు. మనసు హద్దులు దాటు తుంది. అప్పటికప్పుడు చన్నీళ్ల స్నానం చేద్దామను కొంటాను. కానీ ఇంట్లో ఎదిగిన పిల్లలు ఎవ్వచూసి ఏమనుకొంటారు?"

"నిజం."

"ఎన్నోమార్గాల నవలంభించాను. ఉపవాసాలున్నాను. కేవలం పళ్లరసం తాగి రోజులు గడిపాను. అయితే అందువల్ల మరింత ఆరోగ్యవంతుడినయ్యానే తప్ప నా ఆశయం నెరవేరలేదు. ఇప్పుడు ధ్యానం చేసుకో లేక పోతున్నాను. సంగీతం వినలేక పోతున్నాను. ఆఫీసు విధినిర్వహణలో కూడా చిరాకేస్తున్నది."

"నువ్వు చదివే పుస్తకాలవల్ల ఉపశాంతి లేదా?"

"నన్నెగతాళి చేస్తున్నావా, రఘూ! ఎన్ని ఉప వాసాలు, ప్రాణాయామాలు చేసినా ఎన్ని పుస్తకాలు చదివినా వారానికొక్కసారి మాంసం తింటున్నాం. మసాలాలు ఆరగిస్తున్నాం... ఈ శరీరం మాట వింటుందా చెప్పు?" మూర్తి ఆవేదన విని మౌనం వహించాడు రఘు. నివ్వుతూనే సీరియస్‌గా యోచిం చాడు అతడు.

మూర్తి చెప్పవలసినదంతా చెప్ప గ్రక్కి కళ్లు మూసుకున్నాడు. అతడి దృష్టిలో వసంతలక్ష్మి మెదిలింది. ఆమె అతడనుభవిస్తున్న బాధను అర్థం చేసు

సు: శర్మ

కోలేని మూర్ఖురాలు కాదు. సునిశిత జ్ఞానవంతురాలే. రోజూ రాత్రిళ్ళు పిల్లలు నిద్రపోయాక నిద్ర రాక మెదలుతూ ఉండే మూర్తి వద్దకు వస్తుంది. దగ్గర కూర్చుంటుంది. అతని చేతిని తీసుకొని పట్టుకొంటుంది. ఆ వ్రేళ్లలోంచి అనేక సందేశాలిస్తుంది. క్రాఫింగ్ సర్ది, రగ్గు గుండెలదాకా కప్పి ఆయాస పడుతూ వెళ్ళి తన పడక చేరుకుంటుంది.

మాధవమూర్తి ఆక్షణంలో ఆమెవైపు చూడడు. ఏ కోర్కెలూలేని యోగిలాగా నిమీలిత నేత్రాలతో ఆకాశపు అంచులకేసి చూస్తూ పడుకుంటాడు. దృష్టి మారితే వసంతను బాధపెట్టవలసి వస్తుందేమోనని మనసును కట్టేసుకుంటాడు. ఒకసారి ఇలాగే తొందర పడటంతో ఆమె చాలా ప్రమాదాన్ని ఎదుర్కోవలసి వచ్చింది. మళ్ళీ అలాంటి పొరపాటు రానివ్వలేదు మూర్తి.

అయితే వసంతలక్ష్మిని అతడు కంటికి రెప్పలా చూసుకుంటున్నాడు. ప్రతి విషయంలోనూ ఆదరంగా మాట్లాడుతూ ఆమెకు ఎలాంటి కష్టం లేకుండా ప్రవర్తిస్తున్నాడు.

ఆమె సైతం ఆయనన్న దైవంకంటే ఎక్కువగా ఆరాధిస్తోంది. ఉదయం లేచింది మొదలు ఆయాస పడుతూనే ఆయన అవసరాలు చూస్తుంది. పిల్లలూ, వారి అవసరాలను సెకండ్ థాట్‌గా చూసుకుంటుంది.

నౌకరులున్నా పూజామందిరాన్ని తనే స్వయంగా శుభ్రపరుస్తుంది. రోజూ ప్రతి చిత్రాన్ని, అద్దాల్ని తుడిచి తాజాగా ఉంచుతుంది. ఇంకా తాను ఏం చెయ్యకుండా ఉన్నానో అని వెదుక్కొం టుంది.


మూర్తి ఉదయం పదికి వెళ్ళిన వాడు సాయంత్రం అయిదింటికి కచ్చితంగా ఇల్లు చేరు కొంటాడు. మిత్రులూ బంధువులూ అంతా ఆఫీసు వేళల్లోనే అతడ్ని కలుసుకుంటారు. ఇంటి కొచ్చిన మూర్తి శుభ్రంగా స్నానం చేసి మెడిటేషన్‌లో ఒక గంట పాటు ఉండి పోతాడు. తరవాత చక్కని సంగీతాలు రికార్డ్ ప్లేయర్‌లో, రేడియోలో వింటూ గడుపుతాడు ఉదయం వేళల్లో డెయిలీ పేపర్, పుస్తకాలు చదువుతూ గడిపేస్తాడు. వసంతలక్ష్మి ఆయన ఉన్నంత సేపూ ఆయన కేం కావాలో గమనిస్తూ ఉంటుంది.

రఘుకు వసంతలక్ష్మి అంటే ఎంతో గౌరవం తన మిత్రుడి అవసరం తను తీర్చగలడు ఆ తీర్చే విధానం మాత్రం సభ్యతా ప్రపంచానికి దూరమైనది.

ఇందులో రెండు అంశాలు భయపెట్టాయి రఘుని. మొదటిది — మూర్తి ఏకపత్నీవ్రతుడు. పరస్త్రీలను గౌరవిస్తాడు. అలాటివాడ్ని పక్క దారులు పట్టించవలసి వస్తున్నందుకు.

రెండవది — ఈ విషయం వసంతలక్ష్మి గారికి తెలిసిపోతే తన్ను చూసినప్పుడల్లా లేచి నిల్చొని గౌరవించే ఆవిడగారు మొహాన ఉమ్మేసినట్లు ఏవగింపుతో మొహం ప్రక్కకు తిప్పుకొంటుందే అని

"నన్ను గట్టి చిక్కుల్లో పడవేశావు, మూర్తీ ఎలా నీ సమస్య తీర్చటం... ఎలా నా చెల్లెలికి ద్రోహం తలపెట్టడం... పోనీ కొంతకాలం అలా ఏ హృషికేశో, అరుణాచలమో వెళ్ళి రాగూడదా?"



అన్నాడతడు.

"నా కవన్నీ చెప్పొద్దు, రఘు! నిన్ను పిలిపించింది నా బాధ వినుటకే కానీ ఇలాంటి సలహాలు చెప్పడానికి కాదు." పౌరుషంగా, బాధగా మరోవైపు మొహం తిప్పుకొంటూ అన్నాడు మూర్తి.

"ఎప్పుడూ లేనిది నీ బుద్ధి ఇలా ఎందుకు మారింది బాబూ..."? మూర్తి కోపం తెచ్చుకొన్నాడందుకు. "పరేనువ్వు వెళ్ళిపో. నా కైమంతా

వేస్తు ఉంటుంది. నిన్ను పిలిపించి, నీకు చెప్పి... చివరకు నీతిబోధలు చెబుతున్నావు" అన్నాడు.

రఘు అతడ్ని సూటిగా చూశాడు. కొన్నిక్షణాలు తీవ్రంగా యోచించాడు. చివరకు లేస్తూ అన్నాడు.

"సరే బ్రదర్! నీకు ఏదో మార్గంతో బాధోప శమనం కలిగిస్తాను. కాని అందుకు బర్యుడ్ని నేను మాత్రం కాదలుచుకో జాగ్రత్త పడివ్య త్తులో ఎలాటి అపవాదు నా మీదికి రాకూడదు" అన్నాడు.

జవాబు చెప్పలేదు మూర్తి. కోపంతోనే కూర్చున్నాడు. రఘు వెళ్ళొస్తానని వెళ్ళి పోయాడు.

మరునాటి రోజు సోమవారం. మాధవమూర్తి ఒంటిగంట తరవాత ఆఫీసు చేంబర్‌లో టిఫిన్ చేస్తుండగా అటెండరీ వచ్చి నిల్చొని "మిమ్మల్ని ఇన్‌స్పెక్టర్ రఘునాథ్ గారు పిలుస్తున్నారు దొరా" అన్నాడు.

మూర్తి ఉత్సాహంతో వెళ్ళి ఫోన్ తీసు కొన్నాడు.

"డియర్ మూర్తీ! ఈ రోజు సాయంత్రం అంబవరం గెస్టు హవుసుకు నాతో రాగలవా?" అన్నాడు రఘు అవతివైపు నుండి.

"వస్తాను" అన్నాడు మూర్తి నవ్వుతూ.

"నేను అక్కడి హత్యకేసును డిటెక్టు చెయ్య డానికి ఒంటరిగా వెళుతున్నాను. నాతో నువ్వూ వచ్చావంటే నీకో మంచి కంపాయన్‌ని ఏర్పా టెడతాను.."

"అలాగే."

"బి రెడీ బై ఫైవ్" అంటూ ఫోను పెట్టే శాడు రఘు.

## 2

సాయంత్రం ఐదింటికే రఘు జీప్ వేసు కొచ్చాడు. జిల్లా కలెక్టరు కాంపు వేస్తున్నాడని మూర్తి ఇంట్లో చెప్పాడు. రాత్రికి అక్కడే ఉంటాననడంతో వసంతలక్ష్మి డబుల్ కారియర్ భోజనం కట్టించింది. అన్నంలో నంజుకొందుకు రెండు దిల్ పసంద్ మామిడిపళ్ళు. నిద్రపోయే ముందు తినడానికి ద్రాక్షపళ్ళు, దోసతొర, రగ్గు అన్నీ అమర్చింది.

జీప్ కదలబోతుంటే వసంతలక్ష్మికి ఏదో గుర్తొచ్చి రఘుతో "అన్నయ్యా! కాస్త ఆగండి" అన్నది రఘు ఆ డు. స్టార్టింగ్ పొయింట్‌లో. ఆమె సన్నాల శరీరంతో రథంలాగా కదిలి వెళ్ళి మేడ మీద కెళ్ళి ఒక చిన్న పుస్తకాన్ని తెచ్చి ఆయాసపడుతూ నవ్వుతూ మూర్తికి అందించింది.

"అసలైంది మర్చిపోయారు. మీరు నిద్ర పోయే ముందు పఠించాల్సిన శాంతి శ్లోకాలు" అది మూర్తి మొహం చూడకుండా ఆ పుస్తకాన్ని అందుకొన్నాడు. రఘు ఆమెను చూసే ధైర్యం లేక ఒక్క కుదుపుతో జీపును ముందుకు తీసుకుపోయాడు.

అతని బాధల్లా తన మిత్రుడ్ని కల్మషంలోకి లాగుతున్నానే అని...



అదే బాధ మూర్తితో వ్యక్తపరిచాడు రఘు. అందుకు మూర్తి ఒక నిర్లక్ష్యపు నవ్వు నవ్వాడు.

"నువ్వేమీ నన్ను లాగడం లేదు. నేను కోరితేనే నాకు సాయపడుతున్నావు. డోన్టు వర్రీ అబౌట్ ఇట్" అన్నాడు.

జీపు అంబవరం అడవి ప్రాంతం దాటి ఫారి ముందు లోయలోకి గెస్ట్ హౌస్ చేరేసరికి చీకట్లు ఆవరించాయి. పక్షుల అరుపులు ఆగి పోయి కీటకాలు రొదచెయ్యడం ప్రారంభించాయి. గంట ఏడయింది.

గేటు ముందు ఆగిన జీపుని, అందులోని రఘుని చూడగానే వాచ్‌మన్‌లో నుండి పరుగెత్తుకొచ్చి మిటారుగా సెల్యూట్ చేశాడు. రఘు జీపు దిగి అతడి దగ్గరకు వెళ్ళాడు. అతడు మగాడే.

"ఆ అమ్మాయి ఎన్ని గంటలకొస్తానన్నది" అన్నాడు మెల్లగా.

"ఎనిమిది దాటినాక వస్తానన్నది, దొరా!" అన్నా డతను.

"వూ! జీపులో అయ్యగారున్నారు. ఇక్కడ దిగుతాను. నేను వెళ్ళి పోతున్నాను. ఆ అమ్మా యొస్తూనే చెప్పి దండం పెట్టి వెళ్ళిపో" అన్నాడు రఘు గంభీరంగా.

"అట్లానే. దొరా! హుకుంజీ!"

"కమాన్ మూర్తి! ఇదే గెస్ట్‌హౌస్. ఇతడు రామ్‌నాయక్, ఇక్కడి వాచ్‌మెన్."

"దండాలు, దొరా!" అన్నాడతను.

మూర్తి దర్పంగా లోనికి వెళ్ళి సోఫాలో కూర్చున్నాడు. రామ్‌నాయక్ జీపులోని సామాను లన్నీ తెచ్చి వినయంతో లోనపెట్టాడు. లోన బార్‌లైటు వెలుగుతూంది. ఎదురుగా నిలువు టద్దం. ఫాన్ తిరుగుతూంది.

## 3

"చూడు, మూర్తీ, ఎలాగూ ఒక కొత్త జీవితం లోకి అడుగుపెట్ట బోతున్నావు. ఒక్క చుక్క రుచి చూడు" అని రఘు సూట్‌కేస్‌లోని బాటిల్స్ బయటకు తీశాడు.

మూర్తికి అలాటివి అలవాటు లేవు. నవ్వు తూనే మొహం అడ్డం ఆడించాడు. రఘు అందుకు చిరాకు పడ్డాడు.

"చూడు, బ్రదర్! నేను నిన్ను చెడగొట్టే ప్రయత్నం చెయ్యడం లేదు. జెస్ట్ ఒక ఇన్‌స్పి రేషన్ కోసం" అన్నాడు.

మూర్తి కచ్చితంగా "నో" అన్నాడు. "నాకు అలాంటి ఇన్‌స్పిరేషన్ అవసరం లేదు" అన్నాడు. రఘు భుజా లెగరేశాడు. పెదవి విరిచాడు. అర చెంయ్యి అడ్డం తిప్పాడు—"అయితే నీ ఇష్టం.. వ్యవహారం డల్‌గా ఉంటుంది. పోనీ ఒక గ్లాస్ బీర్ తాగెయ్యి. ఇటీజ్ నాట్ ఎ బాడ్ థింగ్" రఘు సీళ్ళు ఓపెన్ చేసి గ్లాసుల్లోకి వంపుతూ అన్నాడు. మూర్తి మవునంగా గాలిని పీల్చి వదిలాడు.

"ఎందుకంటే కొత్త థ్రిల్‌ను చూడబోయే ముందు కాస్త వేసుకోవాలి బ్రదర్! అప్పుడే మనం నిబ్బరంగా కేర్‌లెస్‌గా ఉండగలుగుతాం" ఒక అధ్యాపకుడిలా నవ్వ జెప్పాడు రఘు.

ఎలా గయితేనేం మారాం చేస్తున్న బుజ్జాడిని బోదార్చి పాలబుడ్డి అందించినట్లు ఒకటేమిటి రెండు గ్లాసులు బీర్ తాగించాడు మూర్తిచేత. తాను బీర్—విస్కీ కాక్‌టెయిల్ చేసి పుచ్చు కున్నాడు.

"చూడు బ్రదర్! బెల్లం పాకులో చెయ్యి పెట్టాక బంక అనుకోగూడదు. జారుకోవాలి అంతే."

మీల్స్ కారియర్ విప్పుతున్న మూర్తికి ఈ ఫిలాసఫీ క్రొత్తగా తోచింది. రెండు అరి టాకుల్లో వడ్డించుకుని మిత్రులిద్దరూ భోజనం చేశారు. మామిడిపళ్ళు నంజుకొన్నారు. మామిడి రస తగలడతో మరింత నిషా నిచ్చింది. వాచ్‌మన్ వచ్చి అవన్నీ శుభ్రం చేసి వెళ్ళాడు.

అయితే రఘు కివన్నీ కొట్టిన పిండిలాంటివి. ఎంత తాగి తిన్నా మామూలు మనిషిలా కంట్రోల్‌లో ఉంటాడు.

అతడు తన కార్యక్రమ కోసం డ్రస్సు మార్చి మామూలు దుస్తులు ధరించాడు. తన అంబవరం హత్య కేసును పరిశోధించడానికి ఉద్యుక్తుడై ఇక వెళ్ళబోతూ—

"చూడు, మూర్తీ, ఎనిమిదవుతోంది. ఆ అమ్మాయి ఇంక కాసేపట్లో వచ్చేస్తుంది. అమ్మాయి రాగానే వాచ్‌మన్ వెళ్ళిపోతాడు. తలుపు వేసుకో. సరేనా?"

మూర్తి మత్తు తలకెక్కుతూ "ఉ" అన్నాడు.

"విష్ యు ఎ స్వీట్ నైట్... అంటూ భుజాలు తట్టి వెళ్ళిపోయాడు రఘు.

మూర్తి యోచించాడు. బయట వాచ్‌మన్ ఉన్నాడు. తనిక్కడ ఒంటరిగా ఈ కొత్త చోట...

ఆ అమ్మాయొస్తుందా ఇప్పుడు... ఎలా ఉంటుందో ఆ అమ్మాయి! తనకు నవ్వుతూ స్వాగతం పలుకుతుందా? తన పలబై రెండు

ఏళ్ళ జీవితంలో ఇది కొత్త అనుభవం. తనకు వసంత తప్పితే పరస్త్రీ పొందు ఎలాంటిదో ఎరుగడు... ... అదీ చూద్దాం...

తన రిస్ట్ వాచి వైపు చూసుకున్నాడు మూర్తి. ఎనిమిదీ పది నిముషాలు... సెకండ్ల ముల్లు కుముకు తీస్తున్నట్లు కదిలిపోతుంది.

ఏదీ ఆ అమ్మాయి? ఇంకా రాదేం?

టేబుల్ మీద ఒక బొమ్మల ఆల్బమ్ కనిపించింది. మూర్తి దాన్ని తీసుకొని పేజీలు తిప్ప నారంభించాడు. ఖజురహో శిల్పాలవి. అనేక అంగాంగ విన్యాస భంగిమల్లో స్పష్టంగాతీసిన విలువైన ఛాయా చిత్రాలవి. ఎన్నో శతాబ్దాల క్రిందట ఏ మహా శిల్పాలు మలచిన మహా సౌందర్యాలో అవి. తా నెక్కడున్నదీ మరచిపోయి ఆదేక ధ్యానంతో పరిశీలిస్తున్నాడు వాటిని మూర్తి. అలా ఎంత సేపటినుంచి చూస్తున్నాడో, ఏదో చిన్న అలికిడై ఎదురుగా ఉన్న నిలువుటద్దంలోకి చూశాడు. అక్కడ మరొక ఖజురహో శిల్పం నిలబడి ఉంది. ఇటు తిరిగి తలుపు వైపు చూశాడు... సన్నటి పొడుగాటి అమ్మాయి నిల్చొంది. అసహనంగా ఊపిరి వదులుతూ, తలవంచుకొని, క్రిందిపెదవిని పళ్ళతో నొక్కుతూ కాలి బొటన వ్రేలితో నేలను మీటుతూ నిల్చుంది ఆ అమ్మాయి.

“నే వెళ్ళి పోతుండా. తలుపు వేసుకోండి దొరా?” అన్న వాచ్‌మెన్ హెచ్చరింపుతో యాంత్రికంగా వెళ్ళి తలుపు గడియపెట్టాడు మూర్తి. బెడ్‌మీద కూర్చుంటూ మత్తుగా ఆమె వైపు చూశాడు.

ఆ అమ్మాయి భయపడుతూందేమో అలాగే తల వంచుకుని బొటనవ్రేలు మీటుతూ ముక్కుపుటాలు పొంగించి బలంగా శ్వాసలు వదులుతూ నిల్చొంది.

సడిమి పాపిడ చెదిరిన ఉంగరాల జుట్టు బుగ్గ మీద ఒకటి రెండు మొటిమలు. కొంచం పెద్దదనిపించే ముక్కు.

ఆ అమ్మాయి కదలక పోవటం చూసి “రా...? ఇలా కూర్చో...? అన్నాడు మూర్తి.

ఆ అమ్మాయి మరింత తల వంచుకుంది. మరింత పెదవిని కొరుక్కుంది.

అరె! ఇంత భయమేసే దాన్ని ఇలా ఎందుకు ఒప్పుకొన్నావు? అందామనుకున్నాడు మూర్తి, అయితే అతి నాజూకు, అతికోమలత్వానికి చిహ్నంగా నిలబడ్డ ఆ మూర్తిని చూసి ఏమి అనలేక పోయాడు. లేచి వెళ్ళి నెమ్మదిగా చెయ్యి పుచ్చుకుని “రా ఇలా కూర్చో” అని తిన్నగా లాగాడు.

ఆమె అతి కష్టంగా కదలి వచ్చి మొహం అటు తిప్పుకుని బెడ్డింగు అంచుమీద కూర్చొంది. అతడికి తెలియకుండా చటుక్కున కన్నీటిని తుడుచుకొంది. కానీ మూర్తి అది చూసి తెలుసుకొన్నాడు.

“కన్నీళ్ళు పెట్టుకొంటున్నావా? అన్నాడు మార్దవంగా.

ఆ అమ్మాయి తల అటు తిప్పుకునే ఔనంగా ఆడించింది.

“నీ పేరేమిటి...?

ఆ అమ్మాయి మొదటిసారిగా గొంతు విప్పి “కోమల అంది.

“ఏం చదువుకున్నావు?

“బి. ఎస్. సి., సెకెండియర్.

“ఎక్కడ?

“ఉమన్స్ కాలేజీలో ”

“అరె అంతదూరం వెడుతున్నారా రోజూ?”

“హాస్టల్లో ఉంటున్నాను.”

మూర్తికి గుండెలు ఝల్లుమన్నాయి. తన రెండవ కూతురు సరోజ కూడా ఉమెన్స్ కాలేజీలో బి. ఎస్ సి., సెకెండియర్ చదువుతూంది. బహుశ ఈ అమ్మాయికి క్లాస్‌మేట్ అయి ఉంటుంది. అడుగుదామా అనుకొన్నాడు కానీ, ఇటువంటి స్థితిలో ఎట్లా అడగడం?

కోమల చేతిని సున్నితంగా తీసుకొన్నాడు—

“చూడు, కోమలా! ఇట్లా చూడు నావైపు.” అన్నాడు.

ఆ అమ్మాయి ఇటు తిరిగింది. కానీ, మరింత తలవంచేసుకుంది.

“నిన్ను చూస్తే ఇట్లాంటి పనులకు బొత్తిగా కొత్తయినట్లు కనిపిస్తావు?” అన్నాడు.

ఎంతో సౌదార్యంతో ఉన్న ఆ మాటలకు ఆ అమ్మాయి ముక్కుపుటాలు, పెదవులు నిస్సహాయంగా వణికాయి. కళ్ళనుండి వెచ్చని ప్రవాహాలు పొంగాయి. మూర్తి రిస్టు వాచి మీద, వ్రేలి ఉంగరం మీదా ధారావాహికంగాపడ్డాయి. ఆ పసి గొంతు లోంచి ఆపుకోలేని వెక్కిళ్ళు ప్రారంభమయాయి.

మూర్తి విచలితుడయ్యాడు.

“ఎవరి అమ్మాయివి నువ్వు... ఎందుకొప్పుకొన్నావీ పనికి?” మూర్తి ఆ అమ్మాయిగెడ్డం పట్టుకొని పైకెత్తుతూ అన్నాడు. ఆ మాటలో పితృవాత్సల్యం పొంగింది.

“నా తమ్ముడి కోసం, సర్!” కష్టంగా మూర్తిని చూసి తలవంచేస్తూ అందా అమ్మాయి. గొంతు రాపుదేలిపోయింది.

“ఈ మనిషి తనను కామించబోతాడె కానీ వదులుతాడా”అని వణికిపోయిన ఆ అమ్మాయికి అతడి సౌదార్య మాటలకు దుఃఖం ఉవ్వెత్తున పొంగింది.

దూరం జరిగాడు మూర్తి. ఆ అమ్మాయి తల ఎత్తి నప్పుడు తన కూతురు సరోజ రూపం కాస్త వ్యత్యాసంతో గోచరమైంది.

“ఏం చేశాడు తమ్ముడు?”

“మొన్న జరిగిన కాలేజీ విద్యార్థుల సమ్మెలో ఆర్. టి. సి. బస్సు మీద పెట్రోలు పోసి ముట్టిస్తున్న విద్యార్థుల్లోకి వెళ్ళి నా తమ్ముడు మరి కొందరు విద్యార్థులతో కలిసి వారించ బోయాడు. ‘ఇది ప్రజల ఆస్తి. దీనికి నష్టం కల్గించకండి.’ అని నినాదాలిచ్చారు. అవేవీ విద్యార్థులు వినలేదు. నిప్పంటించారు. మంటలు రేగడంతో వెంటనే పారిపోయారు రెండు పక్కల విద్యార్థులు. ఇంతలో పోలీసులు చుట్టు ముట్టి తమ్ముడ్ని మరి కొంతమందిని పట్టుకొని అరెస్టు చేసి రిమాండులో ఉంచారు. నా తమ్ముడు ఎంత మొర పెట్టుకొన్నా వినలేదు.

ఒక లెక్చరర్ గారు వెళ్ళి నా తమ్ముడు పూర్తి నిర్దోషి అని వాదించాడు కూడా. వారువిన లేదు. నేను చిన్న ఇన్‌స్పెక్టర్ రఘునాథ్ గారింటికి వెళ్ళి మొర పెట్టుకొన్నాను. ఆయన కాదంటే కాదన్నారు. నేను మా స్థితిగతులు చెప్పుకొని కన్నీరు పెట్టుకొన్నాను. అందుకాయన నన్ను బయటికి పిల్చి ఈ షరతు విధించారు.”

“అరె! నిజమా!!” మూర్తి ఆశ్చర్య పోయాడు.

“అవును, సర్! మాకు తండ్రిలేడు. మా అమ్మ హార్ట్ పేషెంట్. నా తమ్ముడు జైల్లో పడ్డ నాటి నుండి పచ్చి మంచినీళ్ళు ముట్టకుండా మంచాన పడ్డది.” ఆ అమ్మాయి మళ్ళీ వెక్కిళ్ళు పెట్టింది. “మూడు రోజులవుతూంది ఈనాటికి. మా అమ్మే చచ్చిపోతే మేము దిక్కు లేని వాళ్ళమవుతాము సర్!! అందువల్ల మరో గత్యంతరం లేక మా తమ్ముడ్ని విడిపించు కునేందుకు, మా అమ్మ ప్రాణాల్ని దక్కించు కోనేందుకు ఒప్పుకోవలసి వచ్చింది.” ఆ అమ్మాయి ఆపుకోలేక బోరున ఏడ్వ నారంభించింది.

మూర్తి మనసంతా వికలమైంది. “రఘు నాథ్ ఇంత అన్యాయమైన షరతు పెట్టాడా ఈ అమ్మాయికి” అని నొచ్చుకొన్నాడు.

మొహానికి చేతులు కప్పుకొని విలపిస్తున్న ఆ అమ్మాయి తల నిమిరాడు.

“లే అమ్మాయ్... ఏడవొద్దు... కన్నీళ్ళు తుడుచుకో...” ఇక వెళ్ళిపో ఇక్కడ్నుంచి అంటూ లేచి తలుపులు బార్లా తెరిచాడు.

ఎగిసిపడుతున్న వెక్కిళ్ళతో ఆ అమ్మాయి మూర్తి వైపు సంకోచంతో చూసింది. “నా తమ్ముడు, సర్, మరి ?” అంది,

మూర్తి ఆదరంతో నవ్వాడు. “నీ తమ్ముడు పొద్దున్నే మీ ఇంట్లో ఉంటాడు... వెళ్ళు” అన్నాడు.

ఆ అమ్మాయి కళ్ళు పెద్దవి చేసి చేతులు జోడించింది. “నిజమా, సార్!” అంది.

“నిజం... నిష్కర్షయిన నిజం” నొక్కి పలికాడు మూర్తి.

ఆ అమ్మాయి మరోసారి చేతులు జోడించి పైట నిండా కప్పుకుని తలవంచుకుని వెళ్ళి పోయింది.

ఇప్పుడు మూర్తికి తెలిసొచ్చింది నివురు కప్పుకొన్న నిజం! ముసుగు విప్పుకొన్న నిజం!! నివురైన నిజం!! జీవితంలోని అసలైన నిజం!! ❋

## ద్వేషం

దైవ దూషణవల నాస్తికత్వం ప్రబలుతుంది. మానవ విద్వేషంవల అరాచకం ప్రబలుతుంది.

— మెక్‌ఫెర్‌సన్